## 21

# పరలోకమందు సజీవుడై యున్నాడు

## (సౌలు/పౌలు యొక్క సాక్ష్యం)

తమ "అవిశ్వాసమును బట్టియు హృదయ కాఠిన్యమును బట్టియు" (మార్కు 16:14) పునరుత్థానుడైన క్రీస్తు తన పదకొండుమంది అపొస్తలులను గద్దించాడు, అయితే వారు త్వరలో మారిపోయారు. యేసు యొక్క మృత దేహము నడుస్తూ, మాట్లాడుతూ, సజీవంగా ఉన్నట్టు వారు ఎంత బలంగా ఒప్పింపబడ్డారంటే – వారి నూతన విశ్వాసం కొరకు హత సాక్షులయ్యేలా సిద్ధపడ్డారు (అయ్యారు కూడా).

అందరికి కడపట "అకాలమందు పుట్టినట్టున్నవాడు" కూడా ఉన్నాడు (1 కొరింథీ. 15:8), అతడు గతంలో క్రీస్తు నామం ధరించుకొన్న ఎవనినైనను హింసించినవాడు (అపో. 8:1; 9:1, 2; 22:4, 5; 26:9–11). ప్రభువు పునరుత్థానుడైన తరువాత, నలువది దినాల కాలంలో ఆయనను చూడలేదు, కాని శవానికి ప్రాణం వచ్చిందంటే ఎలాటిదో, అతని కథకూడ అలాగే నమ్మశక్యం కానిదిగా ఉంటుంది. ఆకాశంలోనుండి కన్నులు పోయేలాటి వెలుగులో తాను ప్రభువును చూచినట్టును, ఆయన మాట్లాడితే విన్నట్టును తాను చెప్పుకున్నాడు (అపో. 9:3–6; 22:6–11; 26:13–18).

పౌలు నిజంగానే ప్రభువైన యేసును చూచి, ఆయన మాట్లాడగా విని యున్నట్టయితే, అప్పుడు యేసు మృతుడు కాడు: ఆయన సమాధిలోనుండి లేచి పరమునకు వెళ్లియున్నాడు. చెప్పుకున్న పరలోక దర్శనానికి ఆధారం చూపగలిగినట్లయితే, ఒక అవిశ్వాసి వద్దనుండి వచ్చిన రుజువు ప్రభువైన యేసుయొక్క పునరుత్థానాన్ని బలపరచుతోంది. పరలోక సంబంధమైన ఆ దర్శనము వినడానికే విడ్డూరంగాను, ప్రకృతికి విరుద్ధంగాను, శవం తిరిగి బ్రతికినట్టి రిపోర్టుగాను ఉంది. పౌలు యొక్క క్లెయిమ్‌కు చట్టరీతియైన చెల్లుబడి యుంటుందా?

### ఏదో విని చూచినట్టి భ్రమయా?

పౌలు ఏదో విని చూచినట్టి భ్రమకు లోనైనవాడా? పౌలు ఎంతటి తీర్మానంగల, బలమైన మనస్సుగల వ్యక్తియో ఒకడు జ్ఞాపకం చేసికొనేవరకు అది చూపునకు న్యాయంగానే తోస్తుంది. చూచి వినినట్టు కలిగే భ్రమలు ఆలోచనవలన, సలహావలన ప్రేరేపించబడతాయని మనోతత్వవేత్తలంటారు. ఏదియెలాగున్నా, ఈ సందర్భంలో మాత్రం, పౌలు మనస్సులో ఏ ఆలోచన లేక సలహాయైన యేసును చూచేదానికి వ్యతిరేకంగానే ఉంటుంది. యేసు నామమంటేనే అతనికి వెక్కసంగా ఉండేది. ఆయన మోసగాడని అతడు నమ్మేవాడు, మరియు యేసు యొక్క అనుచరులలో యింకా ఎక్కువ మందిని కనుగొని, వారిని బంధించి, చెరసాలలో వేయించి, చంపడానికి సిద్ధపడిన మార్గంలో, మనస్సులో అతడున్నాడు. గనుక మానసికంగా, యేసును చూడాలనే ఆలోచన ఎన్నటికి లేని స్థితిలో పౌలు ఉన్నాడు. నమ్మేలా చేయడం అనే

ఆలోచన పౌలు జీవితానికి అర్థాన్ని కల్గించదు.

## మతి భ్రష్టమా?

మానసిక భ్రమ లేక సలహాయొక్క శక్తి పౌలుయొక్క దమస్కు మార్గమందలి అనుభవాన్ని వివరించలేక పోయినట్లయితే, అతని పాండిత్యమేమైనా అతనిని పాడుచేసి యుంటుందా? ఫేస్తు చేసిన నిర్ణయమది (అపొ. 26:24). మనస్సు స్థిమితం లేనివాడు లోక ప్రసిద్ధిగాంచిన పదమూడు లేక పద్నాలుగు రచనలు వ్రాశాడు అనడం అపహాస్యంగా ఉంటుంది. ప్రభువైన యేసు తప్ప లోకంలో మరి అంతమందిని సత్ ప్రవర్తనగా జీవించునట్టు నడిపించగలవాడు మానసిక వ్యాధిగ్రస్థుడై యున్నాడనడం వినడానికి వింతగా ఉంటుంది. ఒకవేళ ఫేస్తే రైటైయుంటే, మనకు ఇంకా ఎక్కువ పిచ్చే కావలసి వస్తుంది! పదిమంది పోయే రహదారిలో పగటి పూట దర్శనం జరిగిందనేదానికి సరియైన వివరణ, పొరబడిన మనస్సు అనేది పౌలు యొక్క సందర్భంలో చట్టరీతిగా చెల్లేదిగా కన్పించడం లేదు.

## క్రైస్తవుని మోసమా?

పౌలు చూచినదానికి అటు భ్రమయో, యిటు (మానసిక వెర్రితనమో) పిచ్చియో న్యాయ సమ్మతమైన కారణం కానప్పుడు, న్యాయ సమ్మతమైనది ఏమైయుంటుంది? పౌలు కేవలం క్రైస్తవులచేత మోసగింపబడి ఉంటాడా? అలాటి సలహా కూడ క్రైస్తవులకు విరోధమైన అపవాదైయుంటుంది, ఎందుకంటే వారు మోసగించే పనిలో లేరు. సత్యమునకు ప్రతి రూపమని చెప్పుకున్న ఆయనను వెంబడించడమే వారి గురియైయుంది (యోహాను 14:6).

పైగా, అతన్ని ఎవడైనా తప్పుదారి పట్టించాలనుకున్నా, మొండి వైఖరిగల పౌలు క్రైస్తవుని మాట వినియుండేవాడు కాడు. స్తెఫనును చంపినవారి వస్త్రాలకు అతడు కావలివాడుగా ఉన్నాడు, ఇతరులను చంపేలా చేసినవాడైనట్టు, అంటే హంతకుడైయున్నట్టు తానే సాక్ష్యమిచ్చాడు. దానికి తోడు, పౌలు యొక్క జట్టులో, ఆ వింత సంభవం జరిగినట్టు చెప్పబడినప్పుడు, క్రైస్తవుడెవడును లేడు.

## ఉద్దేశపూర్వకంగా చెప్పబడిన అబద్ధమా?

పరలోకపు దర్శనం కలిగిన కథను పౌలు కల్పించినట్టు భావించవచ్చునా? అబద్ధం ఆడటంవలన పౌలు ఏమి పోగొట్టుకున్నాడో ఆలోచించినప్పుడు, వెనువెంటనే ఒకడు అలాటి సిద్ధాంతంనుండి వెనుకకు మళ్లుతాడు: (1) అతనికి కలిగే లాభాలు అంతర్ధాన మయ్యాయి. అతడు క్రైస్తవుడు కాక పూర్వము, ఇశ్రాయేలులో ప్రఖ్యాతిగాంచిన రబ్బీగా వెళ్లే త్రోవలో ఉన్నాడు, అంటే బహుగా పేరుగాంచిన తన గురువైయున్న గమలియేలుకు సాటిగా అతడున్నాడు. క్రైస్తవుడవ్వడంవలన అతడు ఈ అవకాశాన్ని పోగొట్టుకున్నాడు. (2) ఇశ్రాయేలులో తన కుటుంబంతో, బంధుజనంతో ఉన్న సహవాసం తాను వారిని ఎంతగా ప్రేమించినా, అది తెంచివేయబడింది (రోమా 9:1–3; 10:1ని చూడు). (3) ఆనందదాయకమైన తన జీవితం పోయింది, హింసించిన వాడే హింసింపబడడానికి, కడకు హతసాక్షి అయ్యేవరకు లోనైయ్యాడు[1] దమస్కు మార్గంలోని సంఘటన అబద్ధం అనే దానికి యిది అసంతృప్తికరమైన వివరణయై యుంటుంది గనుక అది కాదు.

## క్రీస్తుతో జరిగిన ఎదుర్కోలా?

పైన పేర్కొన్నవి మాత్రమే గాక, వేరుగా చెప్పగల వివరణలకొరకు మనుష్యులు పరిశీలన చేశారు, కాని ఏమి సంభవించిందో పౌలు జరిగింది జరిగినట్టే చెప్పాడనేది మాత్రమే మిగిలిపోయిన మార్గంగా వారు కనుగొన్నారు. మొదట్లో పౌలు యొక్క సాక్ష్యము హాస్యాస్పదమైన కట్టుకథయైనట్టు సర్ జార్జి లిటిల్‌టన్ (1709-73) తలంచాడు. అతడు యిలా వ్రాశాడు,

> [అపొస్తలుడైన పౌలు] మోసగాడైయుండి, తప్పు అని తాను ఎరిగిన దానిని మోసగించాలనే ఉద్దేశంతో చెప్పియైనా అయ్యుండాలి; లేదా తన మీద తాను వేసికొన్న అత్యధికమైన ఊహాబలముచేత, అతడు ఉత్సాహపూరితుడైనా అయ్యుండాలి; లేదా యితరులయొక్క దగాచేత మోసగింపబడిన వాడైనందున తాను చెప్పినదంతయు మోసము యొక్క శక్తికి ఆరోపింపబడేదైనా అయ్యుండాలి; లేదా, తాను ప్రకటించింది తన కన్వర్షనకు కారణమై ఉండి, అదియంతయు నిజంగానే జరిగినదైనందున, క్రైస్తవ మతం దైవికమైన ప్రత్యక్షతయైనా అయ్యుండాలి.[2]

పౌలుయొక్క జీవితము, అతని మాటలు సాధ్యమైన ప్రతి మార్గంలోనుండి ఆలోచించి ఖాళీచేసిన అనంతరం, పౌలు చెప్పిందేదో అది సత్యమనే తీర్మానానికి లిటిల్‌టన్ వచ్చి చేరుకున్నాడు.

## ముగింపు

మెస్సీయా భూమిని దర్శించడానికి రానైయున్న దానిని గూర్చిన అంత ఎక్కువైన వివరాలను తెలిసికొనడానికి పాత నిబంధన ప్రవక్తలకు అద్భుతమైన తెలివి అవసరమై యుంది. ఆయన వచ్చేదానికి వందల కొలది సంవత్సరాలకు ముందే వారి ప్రవచనాలు వ్రాత రూపంలో పెట్టబడ్డాయి.

కైసరు ఔగుస్తు కాలంలో (క్రీ.పూ. 31-క్రీ.శ. 14) యూదయ బేత్లెహేమునందు మెస్సీయా అని చెప్పుకున్న వ్యక్తి వాస్తవంగా జన్మించాడు, మరియు పొంతువాడైన పిలాతు అధిపతిగా ఉన్న కాలంలో ఆ అధిపతిచే ఆయన సిలువ వేయబడ్డాడు.

తాను చెప్పుకున్న దానికి రుజువులుగా తన అద్భుత కార్యాలతో పాటు, తాను సత్యవంతుడనడానికి ఆయన జీవిత విధానం రుజువుగా నిలిచింది. ఆయన దీన మనస్సును ధరించుకున్నాడు, యితరులకొరకు జీవించడంలో స్వార్థరహితుడైయున్నాడు, తన తండ్రి చిత్తాన్ని జరిగించడం తప్ప వేరుగా వ్యక్తిగతమైన ఏ అభ్యుదయేచ్ఛ లేనివాడైయున్నాడు. ప్రభువైన యేసువలె మాట్లాడినవాడో లేక ఆయనవలె జీవించినవాడో ఎవడును ఎన్నడూ లేడు. దేవత్వాన్ని మనుష్యులు గుర్తించగలమేరకు, దేవునినుండి ఏమి ఎదురు చూస్తారో ఆయన అలాటి శీలముగలవాడైయున్నాడు.

సిలువ వేయబడిన యేసు తిరిగి బ్రతికాడనీ, మరణానికి ఆయనమీద అధికారం లేదనే ఒప్పుదల కొందరి అవిశ్వాసులను గట్టిగా పట్టుకొంది. ఆ ఒప్పుదల వారికి తటాలున వచ్చింది మరియు అది వారికి తీవ్రంగాను అర్థసహితంగాను ఉందంటే, మహిమా యుక్తమైన ఆ ఒప్పుదలకు వారు బోధకులుగా మారిపోయారు. వారు ప్రకటించింది ఏదో దానిని వారు సువార్త – "శుభవార్త" అని పిలిచారు. (కుమారుడైన) దేవుడు వచ్చి వారి మధ్య సశరీరుడుగా

జీవించాడన్న వారి విశ్వాసాన్ని అంగీకరించవలసిందిగా వేలకొలది మంది జనులను వారు ప్రేరేపించారు.

సూచనలు

[1]అపొ. 9:23, 29; 14:19; 16:23; 21:13, 30; 23:13; 2 తిమోతి 4:7, 8 చదువు. [2]Lord Lyttelton on the Conversion of St. Paul and Gilbert West on the Resurrection of Jesus Christ (New York: American Tract Society, 1929), 468.